


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

సోమవారం | 13 అక్టోబర్ 2025

పేజీలు 8




# కట్టప్పలతో పారాహుషార్

2లో..

## టిడిపి గ్యారేజ్‌లో బులుగు వాహనాలు

- నకిలీ మద్యం ఘటనతో మేల్కొన్న అధిష్టానం,,
- నకిలీ మద్యంతో పాటు నకిలీ టిడిపి నాయకులను వేరివేసే ప్రక్రియ,,
- వైసీపీ తో అంట కాగుతున్న వారిపై ప్రత్యేక దృష్టి,,
- ఇప్పటికే మొదలైన రియర్ వర్క్స్,,
- అన్నమయ్య జిల్లాలో అనేక మందిపై అంతర్గత విచారణ,,
- పార్టీ భవిష్యత్తు దృశ్య చర్యలు తప్పవంటున్న అధిష్టానం,,,
- పెత్తనం ఇస్తే టిడిపికే పొగ పెడతారా
- తంబళ్లపల్లి ఘటనతో కోవర్టులపై కొరడా

నిన్న మొదటి వరకు  మద్యం కేసులో రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అరెస్టు చేసి ఆయన తప్పు చేశాడని మాట్లాడిన తెలుగుదేశం పార్టీ ఒక్కసారిగా తంబళ్లపల్లి ఘటనతో పూర్తి డిఫెన్స్‌లో పడ్డదని పలువురు చర్చించుకుంటున్నారు. అయితే పెద్ద పెద్ద సంక్షోభాలనే అవలీలగా అధిగమించి రాజకీయ చాణక్యుడిగా పేరుగాంచిన చంద్రబాబు ఆరోపణలు వచ్చిన వెంటనే పార్టీ నుంచి తంబళ్లపల్లి టిడిపి ఇన్చార్జి తో పాటు ఇతర టిడిపి నాయకులను పార్టీ నుండి తొలగించి విచారణకు ఆదేశించడంతో ఇప్పుడు అధికార ప్రతిపక్షాల మధ్య ఈ మద్యంచిచ్చు పెద్దరగడగా మారింది. అయితే ఈరగడ కంటే వైసీపీతో అంటకాగుతూ టిడిపిలో కొనసాగుతున్న అనేకమంది నాయకులను టిడిపి గ్యారేజ్ లో రిపేర్ చేసే పనులు అధిష్టానం మొదలుపెట్టిందని సమాచారం. ఎందుకంటే శత్రువులను అయినా జయించవచ్చు కానీ మిత్రుల్లా నటించే శత్రువులను  జయించడం చాలా కష్టమని, నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో కోలుకోలేని దెబ్బ తలిగిలే అవకాశం ఉండడంతో టిడిపి అధిష్టానం వేగంగా దిద్దుబాటు చర్యలు తీసుకునేందుకు రంగం సిద్ధం చేసింది. ఈవిషయంలో ఎంత పెద్ద వారైనా, ఎంత గొప్పవారైనా ఉపేక్షించేది లేదని ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.




# భోళా ,, "శంకర"



**-తంబళ్లపల్లి టిడిపి ఇన్చార్జిగా  జి.శంకర్ యాదవ్ ఎంపిక లాంఛనమేనా..!**

**- మెజారిటీ తెలుగు తమ్ముళ్ల మద్ధతు ఆయనకే**

**- గతంలో పార్టీకి చేసిన సేవలు ఆయనకు సానుకూలం**

**- తంబళ్లపల్లి టీడీపీ పూర్వవైభవానికి అధిష్టానం బాటలు వేసేనా**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా,తంబళ్లపల్లి టిడిపి ఇన్చార్జిగా జి.శంకర్ యాదవ్ ఎంపిక లాంఛనమేనా అనే అభిప్రాయాన్ని చాలామంది వ్యక్తం చేస్తున్నారు.నియోజకవర్గంలోని మెజారిటీ తెలుగు తమ్ముళ్ల మద్దతు ఆయనకే ఉందనడంలో సందేహం లేదు.గత టిడిపి ఇంచార్జ్ జయచంద్రా రెడ్డి కల్తీ మద్యం తయారీ విషయంలో పార్టీ సస్పెండ్‌చేసిన విషయం విధితమే. దీంతో తంబళ్లపల్లి  నియోజకవర్గ కొత్త టిడిపి ఇన్చార్జ్

మిగతా 2లో

## పాడుబడిన బంగ్లాకు ప్రాణం పోసేది ఎవరు..?

**-దుస్థితిలో రోడ్లు భవనాల భవనం...**

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండల కేంద్రంలోని ప్రధాన జాతీయ రహదారి మరియు రైల్వే స్టేషన్‌కు పక్కన బ్రిటిష్ కాలంలో నిర్మించిన ఈ భవనానికి గత కొన్ని సంవత్సరాలుగా ఆలనా పాలనా కరువైంది. రోడ్డుకన్నా తగ్గులో ఉండటంతో చిన్నపాటి వర్షానికే భవనం చుట్టూ వర్షపు నీరు చేరుతూ జలదిగ్బంధంలో చిక్కుకుంటోంది. దీంతో భవనంలోకి నీరు చేరి లోపలి భాగం పూర్తిగా దెబ్బతినింది. భవనం చుట్టూ భారీగా నీరు చేరడంతో డ్రైనేజీలోని పూడిక తీయకపోవడంతో డ్రైనేజీ నీరు కూడా లోపలికి వస్తుండడంతో భవనం మురుగుతో కంపుకొడుతోంది, పిచ్చి మొక్కలతో వెళ్లడానికి దారి లేకుండా బంగ్లా ఒక పక్కన పూర్తిగా కూలిపోయింది. ప్రస్తుతం లోపలికి వెళ్లే పరిస్థితే లేదు. దాదాపు 70ఏళ్లకు పైబడిన భవనం ప్రధాన రహదారి పక్కనే ఉండడం వల్ల ఎల్లప్పుడు బిజీబిజీగా ఉండేది. మొదట్లో ఎంతో మంది ప్రముఖులు రాజకీయవేత్తలు మరెందరో పెద్దపెద్ద అధికారులు ఈ భవనంలోనే బస చేసేవారు.ఈ భవనం ఆథిత్యం ఇచ్చింది. అయితే సరైన వసతుల్లేక, పాడుబడ్డ బంగ్లాగా మారిపోయింది.కొన్ని సార్లు ఆధునీకరణకు నిధులు మంజూరు చేయగా మరమ్మతులకు కూడా నోచుకోలేదు.ఈ భవనం స్థానంలో కొత్త బం గ్లాను మంజూరు చేయాలని కోరుతున్నా

మిగతా 2లో



# ఓట్ చోర్ - గద్దీ చోడ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### - ఏపి కిసాన్ కాంగ్రెస్ వైస్ చైర్మన్ సింగం రామకృష్ణా రెడ్డి పిలుపు




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఓట్ చోర్ - గద్దీ చోడ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాయలసీమ జోన్ కిసాన్ కాంగ్రెస్ జిల్లా చైర్మన్‌లకు ఆంధ్రప్రదేశ్ కిసాన్ కాంగ్రెస్ వైస్ చైర్మన్ మరియు రాయలసీమ జోన్ ఇన్‌చార్జ్ సింగం రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 15 వరకు కొనసాగుతున్న ఈ సంతకాల సేకరణ ఉద్యమం ద్వారా ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే శక్తులపై కాంగ్రెస్ పార్టీ గళమెత్తుతోందన్నారు.ప్రతి జిల్లాలోని కిసాన్ కాంగ్రెస్ చైర్మన్‌లు,కార్యకర్తలు గ్రామాల స్థాయిలో ఈ ఉద్యమాన్ని మహాజన పోరాటంగా మార్చాలని ఆయన పిలుపునిచ్చారు.రైతుల హక్కుల కోసం,ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కిసాన్ కాంగ్రెస్ ముందుంటుందని ఆయన స్పష్టం చేశారు.

## పీలేరులో వివాహిత ఆత్మహత్య-కుటుంబ విభేదాలపై మనస్థాపం



**పీలేరు మేజర్ న్యూస్:** పీలేరు టౌన్ సదుం రోడ్డులో నివసిస్తున్న షేక్ నాసిర్ భార్య కైరున్నిసా (48) మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకుంది. ఇద్దరు పెళ్లయిన కూతుళ్లు ఉండగా, పెద్ద కూతురు భర్త కువైట్‌లో ఉన్నాడు. కుటుంబ విషయాలపై జరిగిన మాటామాటలతో కైరున్నిసా మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ఇంట్లోనే చీరతో ఉరి వేసుకున్నది. కుటుంబ సభ్యులు పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, డాక్టర్లు మృతదేహంగా నిర్ధారించారు.

# భోళా "శంకర్"

**(మొదటి పేజీ తరువాయి)**ఎంపికపై సర్వత్ర ఆసక్తి నెలకొంది.2014 నుండి 2019 వరకు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా జి.శంకర్ యాదవ్ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.అదేక్రమంలో నాయకులు,కార్యకర్తలకు పూర్తిగా సహకారం అందించి బలమైన టిడిపి నేతగా ఎదిగారు.2019లో వైసీపీ ప్రభంజనంలో ఆయనకు ఓటమి తప్పలేదు.అయినప్పటికీ పెద్దిరెడ్డి కుటుంబానికి ఎదురొడ్డి నిలబడి పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తూ నాయకులు,కార్యకర్తలకు అండగా నిలిచారు.వైసీపీ అరాచకాలు,దౌర్జన్యాల నుండి కార్యకర్తలను కాపాడుకున్నారు.దీంతో ఆయనకే తంబళ్లపల్లి ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.2024 ఎన్నికల్లో అనూహ్యంగా టిడిపి అధిష్టానం జయచంద్రా రెడ్డికి టికెట్ కేటాయించింది.అయినప్పటికీ పార్టీ గెలుపు కోసం పనిచేయాలని టిడిపి శ్రేణులకు ఆయన సూచించి తన నిబద్ధతను చాటుకున్నారు.రాష్ట్రమంతా కూటమి అభ్యర్థుల ప్రభంజనం సృష్టించిన వేళ తంబళ్లపల్లెలో పార్టీ ఓడిపోవడంతో తెలుగు తమ్ముళ్లు తీవ్ర నిరాశకు గురయ్యారు.అయితే టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ జయచంద్ర రెడ్డి ఒంటెత్తు పోకడలతో పార్టీ శ్రేణులు మరింత విసిగిపోయాయి.మంత్రి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా టిడిపి నాయకుల ఏర్పాటు చేసిన బ్యానర్లను,కేకులను పలువురు ధ్వంసం చేసినప్పటికీ ఇన్చార్జి స్పందించకపోవడం,వైసీపీ నుండి వచ్చిన వారికి అధిక ప్రాధాన్యతనివ్వడంపై పార్టీ నాయకులు అధిష్టానానికి ఫిర్యాదు చేశారు.గత పది సంవత్సరాలుగా జి.శంకర్ యాదవ్ పార్టీని కాపాడుకుంటూ వస్తే జయచంద్రా రెడ్డి తన విధానాలతో పార్టీ ప్రతిష్ట దెబ్బతినే ప్రమాదం ఉందని శంకర్ వర్గీయులు ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా ఆరు మండలాల అధ్యక్షులు సొంతంగానే పార్టీ కార్యక్రమాలను ముందుకు నడిపించారు.ఇకపోతే నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో జి.శంకర్ యాదవ్ కి ప్రత్యేక క్యాడర్ ఉండడం,నాయకులు,కార్యకర్తతో ఆయనకు మంచి కలుపుగోలుతనముండడం ఆయన నాయకత్వానికి బలం చేకూరుస్తోంది.మంత్రి నారా లోకేష్ అప్పట్లో నిర్వహించిన యువగళం పాదయాత్రను నియోజకవర్గంలో ఎనిమిది రోజులు పాటు దిగ్విజయంగా నిర్వహించడంలో క్రియాశీలక పాత్ర పోషించారు.ఈ ఏడాది జులై 30,31వ తేదీలలో బెంగళూరు నగరంలో జి.శంకర్ తనయుడు జి.శ్రీకాంత్ వివాహ వేడుకకు పలువురు టిడిపి మంత్రులు,పార్టీ ప్రముఖులు హాజరు కావడంతోపాటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లేఖ ద్వారా శుభాకాంక్షలు తెలపడం ఆయనకు పార్టీలో ఉన్న సత్సంబంధాలను గుర్తుచేస్తోంది.



ఇటువంటి తరుణంలో మరోసారి జి.శంకర్ యాదవ్ కి తంబళ్లపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బాధ్యతలు అప్పగిస్తే పార్టీకి పూర్వవైభవంతోపాటు నాయకులు,కార్యకర్తలకు భరోసా లభించే అవకాశం ఉందని ఆ పార్టీ నాయకులు అభిప్రాయపడుతున్నారు. పార్టీ అధిష్టానం తంబళ్లపల్లెలో పరిస్థితులు చక్కదిద్దేందుకు శ్రీకారం చుట్టినట్లు పలువురు అభిప్రాయపడుతున్నారు.





# పాడుబడిన బంగ్లాకు ప్రాణం పోసేది ఎవరు..?

**(మొదటి పేజీ తరువాయి)**పట్టించుకునే వారే లేరు.ఈ భవనాన్ని పట్టించుకునే వారు లేక రోడ్లు భవనాల అతిథి గృహం దుస్థితిలో కొట్టుమిట్టాడుతోంది. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి నూతన భవనం ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. బంగ్లా కు ఆనుకొని ఎన్నో సంవత్సరాలుగా ఉన్న భారీ వృక్షం కూలవడానికి సిద్ధంగా ఉంది. నిత్యం వందలాదిగా వాహనాలు వెళుతూ నిత్యం ప్రజలు నడుస్తూ ఉంటారు. జరగరానిది ఏదైనా జరిగితే బాధ్యత ఎవరు వహించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి కూలడానికి సిద్ధంగా ఉన్న వృక్షాన్ని తొలగిస్తారేమో వేచి చూద్దాం..

# కట్టప్పలతో పారాహుషార్

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** బాహుబలి సినిమా విడుదలైనప్పటినుండి రెండో భాగం వచ్చేంతవరకు కట్టప్ప చుట్టే దేశమంతా తిరిగినట్లు, ఇప్పుడు టిడిపిలో ఉన్న కట్టప్పల చుట్టూ రాజకీయం తిరుగుతోంది. మొన్నటికి మొన్న తంబళ్లపల్లిలో జరిగిన నకిలీ మద్యం సంఘటనతో ఇన్ని రోజులు వైసీపీపై అటాకింగ్ మోడ్ లో ఉన్న ప్రభుత్వం ఒక్కసారిగా డిఫెన్స్ మోడ్ లోకి వెళ్లిపోయింది. అయితే తప్పు చేసిన వారిపై ఆరోపణలు ఉన్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవడం వలన ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకున్నా భవిష్యత్తులో పార్టీ భవిష్యత్తు కోసం కట్టప్పలపై ప్రత్యేక దృష్టి సారించి అలాంటి వారి నీ టిడిపి గ్యారేజ్లో రిపేర్ చేసి బయటికి పంపించేలా చర్యలు చేపట్టారు. ముఖ్యంగా అన్నమయ్య జిల్లాలో అనేక నియోజక వర్గాలలో ఇలాంటి నాయకులకు కొదవే లేదు. అది ఎంతలా అంటే వైసిపి నాయకులు టిడిపి నాయకులు వ్యాపారాలు చేస్తూ పార్టీ అవసరాలు బట్టి ఒకరికి ఒకరు సహకారాలు చేసుకుంటూ వెళ్తున్నారు. వైసీపీలో ఉన్న చాలామంది నాయకులకు పెద్ద ఎత్తున మద్దతు ప్రకటిస్తూ వారు చేసే అనేక అవినీతి అక్రమాలకు అధికార పార్టీ నాయకులుగా పైకి ప్రకటనలు చేస్తూ లోపల మాత్రం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ భారీగానే వాటాలు పంచుకుంటున్నారని వాళ్ళు ఆరోపణలు వస్తున్నాయి. మరి అన్నమయ్య జిల్లా పెద్దిరెడ్డి కుటుంబానికి కంచుకోట కావడం, ప్రస్తుతం టిడిపిలో ఉన్న చాలామంది నాయకులకు వారితో పాత సంబంధాలు ఉండడం, స్వామి భక్తి చాటుకునేందుకు పసుపు పళ్ళెం లో బులుగు నీళ్ళు పోసేందుకు అనేక మంది కృషి చేస్తున్నారని ఇప్పటికే అధిష్టానానికి పలు ఫిర్యాదులు సాక్షాలతో సహా వెళ్లాయని, అన్నమయ్య జిల్లాలో కొందరి నాయకులు వైసిపి నాయకులతో అన్న అనుబంధాన్ని, ప్రస్తుతం వారు వారికి అందిస్తున్న సహకారాన్ని, కలిసి చేస్తున్న వ్యాపారాలను, ఇతర వ్యవహారాలను టిడిపి అధిష్టానం క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇదే నిజమైతే అన్నమయ్య జిల్లాలో అనేక నియోజకవర్గాలలో ఆపరేషన్ టిడిపి తో పాటు టిడిపి గ్యారేజ్ లో రిపేర్లు మాత్రం ఖచ్చితంగా జరిగే అవకాశం ఉందని పలువురు తెలియజేస్తున్నారు.

## పాత వాసనలు పోవట్లే,,,

గతంలో వైసిపి లో పనిచేసిన అనేకమంది నాయకులు ప్రస్తుతం టిడిపిలో వివిధ హెూదాల్లో కొనసాగుతున్నారు. అయితే వైసీపీలో ఉన్నప్పుడు ఉన్న అనుబంధాలు, లావాదేవీలు, స్నేహాలు ప్రస్తుతం టిడిపి వైసిపి కి ఉప్పు నిప్పుగా పరిస్థితి ఉన్న పాత వాసన లు చాలామందికి పోవట్లేదు అనే మాటలు తెలుగు తమ్ముళ్ల వద్ద నుండి వినిపిస్తున్నాయి. ఎందుకంటే రాజకీయాలలో పార్టీలు మారడం సహజమే కానీ మారిన తర్వాత గతంలో తాము పని చేసిన పార్టీ కార్యకర్తలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రస్తుతం ఉన్న పార్టీ కార్యకర్తలను నిర్లక్ష్యం చేస్తే ఇలాంటి అనుమానాలే కలుగుతాయి. ఎందుకంటే రాజకీయాల్లో శాశ్వత మిత్రులు శాశ్వత శత్రువులు ఉండరనే విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిందే. అయితే ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న ప్రభుత్వం ప్రతిపక్షం మధ్య ఉన్న పరిస్థితిని చూస్తే టిడిపిని కట్టప్పలే ముంచబోతున్నారని, ఇందులో ఎటువంటి అనుమానం లేదని ఇప్పటికైనా కట్టప్ప ల పై చర్యలు తీసుకొని టిడిపి పార్టీని కాపాడుకోవాలని పలువురు తెలుగు తమ్ముళ్లు కోరుచున్నారు.

# అన్నమయ్య జిల్లాలోని ప్రతి రైతుకు ఆదాయం రెట్టింపు చేయడమే లక్ష్యం

### - కలెక్టర్ నిశాంత్ కుమార్

**రాయచోటి, మేజర్ న్యూస్:** ప్రధానమంత్రి ధనధాన్య కృషి యోజన కార్యక్రమంతో అన్నమయ్య జిల్లాలోని ప్రతి రైతుకు ఆదాయం రెట్టింపు చేయడమే లక్ష్యమని, వ్యవసాయ ఉత్పాదకత పెంచడం ఎక్కువ భూమిని సాగులోకి తీసుకురావడం పంట రుణాలను రైతులందరికీ చేరవేయడమే లక్ష్యంగా ఈ పథకం అమలవుతుందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా 100 జిల్లాలలో ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాయచోటి కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ హాల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రధానమంత్రి ప్రారంభ కార్యక్రమం అనంతరం ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ధనధాన్య కృషి యోజన కార్యక్రమంలో ఎంపిక కాబడిన 100 ఆకాంక్షిత వ్యవసాయ జిల్లాలలో అన్నమయ్య జిల్లా ఎంపిక కావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వ్యవసాయం, పాడి పరిశ్రమ, ఉద్యానవనం మరియు ఇతర అనుబంధ రంగాలు జిల్లాలో అభివృద్ధి చెందుతాయని ఆకాంక్షించారు. వ్యవసాయంలో తక్కువ ఉత్పాదకత, క్లిష్టతర వ్యవసాయ పరిస్థితులు మరియు సగటున తక్కువ వ్యవసాయ రుణాలు తీసుకునే పరిస్థితులు ఉండే కనీసం ఒక జిల్లాను ఆకాంక్షిత వ్యవసాయ జిల్లాగా తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వ్యవసాయం ఉత్పాదకత పెంపు, వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా పంటల మార్పు మరియు సానుకూల వ్యవసాయ పద్ధతులను అనుకరించేలా చేయడం, పంచాయతీ మరియు బ్లాక్ స్థాయిలో పంట కోత అనంతరం పంట నిల్వకు అవసరమైన చర్యలు, నీటి వనరుల లభ్యతను పెంచడం, స్వల్ప మరియు దీర్ఘకాలిక రుణాల లభ్యత అనే 05 లక్ష్యాలతో ఈ పథకం అమలవుతుందన్నారు. కేవలం వ్యవసాయ శాఖ మాత్రమే కాకుండా గ్రామీణ అభివృద్ధి, సహకార, ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలు, పశుసంవర్ధక, పాడి, మత్స్య తదితర రంగాలకు నీతి ఆయోగ్ నాబార్డ్ తదితర శాఖలు మరియు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఆకాంక్షిత వ్యవసాయ జిల్లాలలో రైతుల జీవితాలను మెరుగుపరచడానికి కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు.అన్నమయ్య జిల్లాలో కేవలం 16 శాతం మాత్రమే సాగు చేయబడిందని, దీనికి ప్రధాన కారణం వర్షాలు సకాలంలో పడకపోవడం వల్ల అని పేర్కొన్నారు. ఎకరాకు వచ్చే ఉత్పాదకత మన జిల్లాలో తక్కువగా ఉందని గోదావరి జిల్లాలలో ఉత్పాదకత ఎక్కువగా ఉంటుందన్నారు. గోదావరి జిల్లాలలో సంవత్సరానికి మూడు పంటలు వస్తాయని మన అన్నమయ్య జిల్లాలో సంవత్సరానికి ఒక పంట రావడం కూడా కష్టం అవుతుందన్నారు. బ్యాంకుల నుండి పంట రుణాలు తీసుకునేవారు మన జిల్లాలో తక్కువగా ఉన్నారని, బ్యాంకులు అందించే సదుపాయాన్ని ఎక్కువమంది రైతులు వినియోగించుకోలేకపోతున్నారన్నారు. ఈ ముఖ్యమైన సమస్యలను పరిష్కరించే విధంగా ప్రధానమంత్రి తన ధాన్య కృషి యోజన కార్యక్రమం అమలవుతుందని పేర్కొన్నారు. అంతేకాకుండా జిల్లాలో మూడు వేలకు పైగా చిన్న తరహా చెరువులు ఉన్నాయని వీటిని అభివృద్ధి చేయడం, వర్షం వచ్చినప్పుడు ఈ ట్యాంకులన్నిటిని నింపడం ఈ పథకంలో భాగమన్నారు.




# ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ నియామకాలు

### - 18 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పుంగనూరు రోడ్డు నందు గల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఎకో బ్రెయిన్స్ సంస్థచే ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల నుంచి 18 మంది విద్యార్థులు 3.5 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగాలకు ఎంపికైనట్లు ఎకో బ్రెయిన్స్ సంస్థ హెచ్.ఆర్ మేనేజర్ హేమంత్ ధ్రువీకరించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తల్లిదండ్రులకు మరియు కళాశాలకు గుర్తింపు తీసుకురావాలని వివరించారు. ఇందులో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాయుడు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్లేస్మెంట్ ఆఫీసర్,సి.మనోజ్ కుమార్,వివిధ విభాగాధిపతులు,అధ్యాపకులు విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

### రాజంపేట టీడీపీ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు



**సిద్ధవటం మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు ఎంతో ఊరట కలిగిస్తుందని రాజంపేట తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు పేర్కొన్నారు. ఆదివారం సిద్ధవటం మండలంలోని పెద్దపల్లి గ్రామ పంచాయతీలోని బాకరాపేట కు చెందిన మలికే వెంకటమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు వైద్యశాలలో వైద్య చికిత్సలు చేయించుకున్నారు. సీఎం సహాయనిది నుండి వైద్య ఖర్చుల నిమిత్తం 68,987 చెక్కును వారి కుటుంబ సభ్యులకు ఆదివారం రాజంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అందించామని నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఊరట లభిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారం మోహన్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ మరియు మండల క్లస్టర్ ఇంచార్జ్ గారపునేని దశరథ రామానాయుడు, పెద్దపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి తూర్రా ప్రతాప్ నాయుడు , తదితరులు పాల్గొన్నారు

# మంత్రి సహకారంతో చెరువు పునరుద్ధరణ

**చిన్నమండెం మేజర్ న్యూస్:** చిన్నమండెం మండలంలోని వండాడి గ్రామంలో గల గుండ్రాజు చెరువుకు గత కొన్ని సంవత్సరాలుగా నీరు లభించక రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గమనించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పందించి, చెరువుకు వెళ్లే కాలువ మరమ్మతు పనులను చేపట్టించారు. ప్రస్తుతం చెరువు పునరుద్ధరణ పనులు విజయవంతంగా పూర్తయ్యాయి. గుండ్రాజు కుంటకి నీటి రాకతో వండాడి గ్రామ ప్రజలు అందంతో మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు

# పోటా పోటీగా సౌత్ ఇండియా క్యారమ్ పోటీలు





**నందలూరు మేజర్ న్యూస్:** సౌత్ ఇండియా క్యారమ్ పోటీలకు సంబంధించి సింగిల్ విజేతకు ప్రథమ బహుమతి రూపాయల 25వేల అందించిన రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు , టోర్నమెంట్ కు రూపాయలు 10 వేలు విరాళంగా స్థానిక మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్ అందజేశారు. ఈ సందర్భంగా సమావేశంలో మాట్లాడుతూ నందలూరు మండలం కళలకు, క్రీడలకు పుట్టినిల్లు అని, అంతేకాకుండా దేశంలో అత్యున్నత సర్వీసుల్లో ఐఏఎస్, ఐపీఎస్ లతో పాటు, రాజంపేట ఎమ్మెల్యేలుగా నందలూరు మండలం వారే ఎక్కువగా ప్రాతినిధ్యం వహించారని ఘనచరిత్రకు నిదర్శనమని వారు పేర్కొన్నారు. క్రీడల్లో సైతం జాతీయ, రాష్ట్ర స్థాయిలో రాణించ నందలూరు మండల కీర్తిని దేశం నలుమూలల చాటి చెప్పారన్నారు. భావితరాల యువత వీరిని ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు బిఎన్ శంకర్, ఆర్ముగం విశ్వనాథ్, షమీఉల్లాఖాన్, నారాయణ, తోట శివశంకర్, గ్రీష్మంత్ రెడ్డి, సుధాకర్, నాగభూషణ్, శ్యామ్ రాజ్ మరియు తిప్పాయపల్లె ప్రశాంత్ వివిధ పార్టీలకు చెందిన స్థానిక నేతలు మరియు సౌత్ ఇండియా పరిధిలోని వివిధ రాష్ట్రాల క్రీడాకారులు పాల్గొన్నారు.

# విద్యరంగంలో డాక్టర్ ఈశ్వరయ్య సేవలు అందరికి ఆదర్శనీయం

### - వైసీపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలో ఘనసన్మానం



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఎంతోమంది విద్యార్థులకు విద్య అందించి,సమాజసేవలో తనకంటూ ఒక గుర్తింపు పొందిన ఈశ్వరయ్య సేవలు ఆదర్శనీయని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ కొనియాడారు. విద్యారంగంలో ఈశ్వరయ్య సేవలకు గాను,నీతి ఆయోగ్ పర్యవేక్షణలో నడిచే న్యూఢిల్లీలోని భారత్ వర్చువల్ యూనివర్సిటీ డీన్ ప్రొఫెసర్లు - 2025 సంవత్సరానికి గౌరవ డాక్టరేట్ ఆవార్డు ప్రదానం చేసిన నేపథ్యంలో ఆదివారం మదనపల్లె అవెన్యూ రోడ్డులోని వైసిపి కార్యాలయంలో నందు నిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ కురబలకోట మండలం,తెట్టు గ్రామం, ఎనుముల వారిపల్లెకు చెందిన బి.ఈశ్వరయ్యకు జాతీయ స్థాయిలో న్యూఢిల్లీలోని భారత్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ఆవార్డు ప్రకటించడం ద్వారా ఘనంగా సత్కరించిందని,వివరించారు. ప్రముఖ తత్వవేత్త జిడ్డు కృష్ణమూర్తి స్థాపించిన రిషివ్యాలీ స్కూల్లో విద్యను అభ్యసించి,మదనపల్లె బీటీ కళాశాలలో డిగ్రీలో గోల్డ్ మెడల్గా నిలిచి,ఎంఏ,బీఈడీ చేశారన్నారు. రిషివ్యాలీ రివర్ స్కూల్లో టీచర్గా ఆ తర్వాత హెడ్మాస్టరుగా విధులు నిర్వహించిన అనంతరం నాంది పౌండేషనులో హైదరాబాదులో ఎడ్యుకేషనల్ రీసోర్సు పర్సన్ మేనేజరుగా,హార్వర్డ్ బిజినెస్ స్కూల్లో న్యూఢిల్లీలోని మధుర కేంద్రంగా,జాతీయ స్థాయిలో ప్రిన్సిపాల్,డైరెక్టరుగా పనిచేశారన్నారు. న్యూఢిల్లిలోని రాజీవ్ గాంధీ పౌండేషన్లో సౌత్ ఇండియా హెడ్గా పదేళ్ల పాటు పనిచేశారని, ఎన్సీఈఆర్టీలో రీసోర్సు పర్సన్ ఏడేళ్లుగా కొనసాగుతున్నారన్నారు. విద్యారంగంలో ఇతని సేవలను గుర్తించి,గత ప్రభుత్వం ఇతనికి రాష్ట్రస్థాయిలో విద్యా సంస్కరణల కమిటీ సభ్యుడిగా,రాష్ట్ర స్కూల్ ఎడ్యుకేషన్ రీఫార్మ్స్ కమిటీలో రెగులేటరీ మరియు మానిటరింగ్ కమిషన్ కమిటీ సభ్యుడిగా స్థానం కల్పించిందన్నారు. అప్పట్లో ఎల్కేజీ నుండి పీజీ వరకు చదువు సంధ్యలు ఎలా ఉండాలన్న దానిపై ఈ కమిటీ గత ప్రభుత్వానికి నివేదిక సమర్పణలో కీలకంగా వ్యవహరించారన్నారు. తత్ఫలితంగా పాఠశాలల్లో నాడు-నేడు,నూతన సిలబస్,మధ్యాహ్న భోజనంలో మార్పులు. ఇద్దరు ఎంఈఓలు లాంటి విధి విధానాలు అమలు కావడానికి వీరి నివేదికే ఆధారంగా నిలచిందన్నారు. రాష్ట్రంలోని అన్ని డైట్ కళాశాలలు తిరిగి పరిశీలించారు. విద్యా రంగంలో ఇతని సేవలకు గాను, నీతి ఆయోగ్ పర్యవేక్షణలో నడిచే న్యూఢిల్లీలోని భారత్ వర్చువల్ యూనివర్సిటీ డీన్ ప్రొఫెసర్లు 2025 సంవత్సరానికి ఇతన్ని గౌరవ డాక్టరేట్ ఆవార్డుతో ఘనంగా సత్కరించడం,గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రకటించడం విద్యా వ్యవస్థ గొప్పతనమని తెలిపారు. పేదరికాన్ని జయించడానికి చదువుకు మించిన ఆయుధం లేదన్నారు. ప్రస్తుతం విశ్వం విశ్వం గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషన్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరుగా సేవలందిస్తున్నాడని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కురబలకోట మాజీ ఎంపీపీ దస్తగిరి,వీఎస్ రెడ్డి,కౌన్సిలర్ పాల్ చంద్రశేఖర్,కొత్తపల్లి మహేష్ బాబు,చిప్పిలి మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సొరకాయలపేట యువకుడి సేవా గుణం- ప్రజల కోసం స్వయంగా రోడ్డు మరమ్మతులు

**కె.వి.పల్లి మేజర్ న్యూస్:** కె.వి.పల్లి మండలం, సొరకాయలపేట గ్రామానికి చెందిన రాసంత వడ్డీపల్లివాసి చల్ల సోము తన గ్రామ రహదారి దుస్థితిని తట్టుకోలేక స్వయంగా రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాడు. పలు సార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదులు చేసినా స్పందన లేకపోవడంతో రసంత వడ్డీ పల్లికి చెందిన చల్ల సోము స్వయంగా డాంబర్, రాళ్లను సేకరించి గుంతలు పూడ్చాడు. ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడకూడదన్న బాధ్యతతో తనే తానే సేవాధానంగా ముందుకు వచ్చి రహదారిని సరిచేయడం గ్రామ ప్రజల్లో ప్రశంసలతో పాటు చైతన్యం రేపింది. ప్రజల సమస్యలపై ప్రభుత్వం, అధికారులు దృష్టి పెట్టాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.



# ప్రభుత్వ నూతన ఆసుపత్రి తలుపులు తెరుచుకునేది ఎప్పుడు?

– వర్షాకాలం మొదలైంది ప్రజల్లో జ్వరాల అలజడి – వైద్య ఆరోగ్యశాఖ నిర్లక్ష్యం ఎందుకు




**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** పనులు పూర్తయిన ప్రభుత్వ నూతన ఆసుపత్రి తలుపులు తెరుచుకునేందుకు మోక్షం ఎప్పుడు అని గత ప్రభుత్వంలో పూరి స్థాయిలో ఈ హాస్పటల్ ను పట్టించుకోలేదన్న అపవాదు మూటకట్టుకుంది.అప్పటి 2014 తెలుగు దేశం ప్రభుత్వం ప్రతిపాదించి మొదలుపెట్టిన ఈ ప్రభుత్వ ఆసుపత్రికి ఇప్పటికీ మోక్షం లేకపోవడం పలు రకాల చర్చలు ప్రజల్లో మొదలయ్యాయి. ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ ఆయన నిధులు 70 లక్షలు ఇంకా రావాల్సి ఉన్న తాలాలు అప్పజెప్పి కూడా దాదాపు తొమ్మిది నెలలు అయినట్లు సమాచారం. ఇప్పటివరకు ఎందుకు తలుపులు తెరుచుకోలేదని విషయం ప్రశ్నగా మిగిలిపోయింది. ప్రస్తుతం ఆస్పత్రిలో విధుల్లో ఉన్న ప్రభుత్వ డాక్టర్లు సమ్మెలో ఉండడం వలన ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందించే వారి లేరని, అక్కడున్న నర్సులు ఫస్ట్ ఎయిడ్ వైద్యం అందించే పరిస్థితి ఏర్పడింది. వర్షం పడితే చాలు ప్రస్తుతమున్న ప్రభుత్వాసుపత్రిలో కారుడేకారుడు కనీసం ఆ పాత ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు వెళ్ళిన రోగులకు కూర్చునేందుకు ఒక్క కుర్చి కూడా బయట లేదనీ ,ఓపి తీసుకునేందుకు పోతే ముసలి ముతక చిన్న పిల్లలు సైతం క్యూలో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడిధని ,మండలంలో ఇరవై ఒక్క గ్రామ పంచాయతీలో సుమారు 146 గ్రామ లు ఉన్నాయి. మెరుగైన వైద్యం వీరందరికీ అందాలంటే మెరుగైన భవనం కూడా అవసరం. పరికరాలు సిబ్బంది చాలా అవసరం పడుతుంది. వీటన్నిటిపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని వైద్య శాఖ అధికారులను ప్రజలు వేడుకునే పరిస్థితి ఏర్పడింది. గర్భిణీ స్త్రీలకు ప్రతి నెల వారికి ప్రత్యేక పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేయాలి. ఆ కార్యక్రమానికికూడాతూతూమంత్రంగా చేస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నాణ్యమైన వైద్యం అందించే వైద్యులు ఉన్న అందని ద్రాక్షల ప్రభుత్వాసుపత్రి మారింది. ఇకనైనా కూటమి ప్రభుత్వంపాలకులారానూతన ఆసుపత్రిని తెరిపించి అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసి నాణ్యమైన వైద్యం ప్రజలకుఅందేలాచూడాలని చిట్వేలి మండల ప్రజలుఉన్నతస్థాయిఅధికారులను వేడుకుంటున్నారు.




# రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థిని



**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** రాష్ట్రస్థాయి క్రికెట్ ఎస్జీఎఫ్ అండర్ 19 పోటీలకు బాలికల విభాగంలో మోడల్ స్కూల్ విద్యార్థిని ఎస్ సంధ్య ఎంపిక అయినట్లు ఫిజికల్ డైరెక్టర్ నీలకంఠ తెలియజేశారు. ఆదివారం రైల్వే కోడూరు ఎస్.వి జూనియర్ కాలేజ్ నందు జరిగిన క్రికెట్ అండర్ 19 ఎంపికలలో ఎస్ సంధ్య సెకండ్ ఇయర్ బైపిసి రాష్ట్రస్థాయి జరిగే పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ లీలా శ్రీహరి అధ్యాపక బృందం ఫిజికల్ డైరెక్టర్ పి నీలకంఠ రావు అభినందించారు.

# పైప్ లీకేజీ పట్టించుకోని అధికారులు

**వీరబల్లి, మేజర్‌న్యూస్ :** వీరబల్లి మండలంలో మట్లి గ్రామపంచాయతీలోని వడ్డేపల్లిలో దగ్గర ఉన్న మోటారు గత సంవత్సరం నుంచి లీకేజీ అయినా సంబంధించిన అధికారులు పట్టించుకోలేదు. మట్లి వడ్డేపల్లి 200 పైగా కుటుంబాలు ఆ మోటర్ పైన ఆధారపడి త్రాగునీటిని ఉపయోగిస్తారు. ఆ మోటర్ నీరు తాగిన వారందరికీ కాళ్ల నొప్పులు వస్తున్నాయని ఆ గ్రామ ప్రజలు వాపోతున్నారు. అధికారుల స్పందించి తమ గ్రామంలో ఉన్న మోటర్ లీకేజీని మరమ్మతులు చేపట్టాలని వడ్డేపల్లి ప్రజలు కోరుతున్నారు.




# నిస్వార్థమైన సేవలకు డాక్టర్ స్వాతి చక్రపాణికి మరో గౌరవం

– వే పౌండేషన్ వారిచే సామాజిక ప్రతిభ పురస్కారం ప్రదానం

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** నిస్వార్థమైన సమాజ సేవలకు మదనపల్లె పట్టణానికి చెందిన ధాత్రి పౌండేషన్‌వ్యవస్థాపకురాలుడాక్టర్ స్వాతి చక్రపాణికి మరో అరుదైన గౌరవం లభించింది.వే ఫౌండేషన్ 12వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం తిరుపతి మహతిఆడిటోరియంనందుఅట్టహాసంగా జరిగాయి. ఇందులో భాగంగా ధాత్రి ఫౌండేషన్ అధినేత్రి డాక్టర్ స్వాతి చక్రపాణిని శాలువ మెమెంటోతో వే ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పైడి అంకయ్య,విశ్రాంత ప్రిన్సిపల్ శ్రీరాములు, ఎంఈఓ లలితకుమారి,డిప్యూటీ సీఈఓ జిల్లా పరిషత్ డాక్టర్ జి.వెంకటనారాయణ మొదలగు సభ్యులు ఘనంగా సత్కరించారు.ధాత్రీ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవాకార్యక్రమాలుఎనలేనివని,సమాజసేవలో స్వాతి ముందు వరుసలో ఉంటారని,అలాంటి వారిని సత్కరించిసామాజిక ప్రతిభ పురస్కారాన్ని అందించే అవకాశంవచ్చినందుకుచాలా సంతోషంగా ఉందని



వే ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ పైడి అంకయ్య అన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ స్వాతి చక్రపాణి మాట్లాడుతూ ఈ పురస్కారం నా బాధ్యతని మరింత పెంచిందన్నారు.ఇదే స్ఫూర్తితో ధాత్రి ఫౌండేషన్ సేవలను మరింత విస్తృతం చేస్తామని ఆమె స్పష్టం చేశారు.సామాజికప్రతిభా పురస్కారాన్ని అందజేసిన వే పౌండేషనుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేసున్నామన్నారు.సమాజ సేవాకార్యక్రమాలలో తనకు సహకారం అందిస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

# శ్రీశైలం దేవస్థానం చైర్మన్ పోతుగుంటను సన్మానించిన ఐఎంఏ సభ్యులు



**రాజంపేట,మేజర్‌న్యూస్:** శ్రీశైలం దేవస్థానం చైర్మన్‌గా ఎన్నికైనటువంటి పోతుగంటరమేష్‌నాయుడునుఆదివారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు పోతుకుంట స్వగృహంలో ఆయనను కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ పోతుగుంటసేవలను గుర్తించి తక్షణ దక్షిణ భారతదేశంలో ప్రఖ్యాతిగాంచిన శ్రీశైలం పుణ్యక్షేత్రానికి చైర్మన్‌గా నియమించడం అభినందన అభినందించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలరాజు, డాక్టర్ సుధాకర్,డాక్టర్‌నవీన్‌కుమార్ , డాక్టర్ హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# యర్రాతోట సుబ్రమణి భౌతిక కాయానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే అరవ శ్రీ ధర్ ,ముక్కా వరలక్ష్మి



**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్ :** ఓబులువారిపల్లి మండలం, ముక్కా వారిపల్లి హరిజనవాడకు చెందిన యర్రాతోట సుబ్రమణి ( సునీల్ ) అకస్మాత్తుగా మరణించారని తెలుసుకొని వారి భౌతికకాయానికి ప్రభుత్వ విప్‌రైల్వేకోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్, రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జి, కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి, వారి కుమారుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయుకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సయ్యద్ తాహీర్‌కు గోల్డ్ మెడల్

**రైల్వేకోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణానికి చెందిన మహ్మద్ జిక్రియ , సయ్యద్ మెహతాజ్ బేగంల రెండవ పుత్ర సంతానంగా సయ్యద్ తాహీర్ శనివారం జరిగిన కడపలో జిల్లా స్థాయి స్కేటింగ్ పోటీలలో రైల్వే కోడూరుకు చెందిన సయ్యద్ తాహీర్ బంగారు పతకాన్ని సాధించాడు. కడప పట్టణంలో నిర్వహించిన ఈ క్రీడపోటీలలో అండర్ 2 విభాగంలో రైల్వే కోడూరు పట్టణంలోని ఓ ప్రైవేటు హైస్కూల్‌లో రెండవ తరగతి చదువుతున్న సయ్యద్ తాహీర్‌కు ఈ బంగారు పతకం వరించింది.మా చిన్న కుమారుడు తాహీర్ స్కేటింగ్ పోటీలలో స్వర్ణ పతకం సాధించినందుకు ఎంతో గర్వంగా ఉందని ఆ బాలుడు తల్లిదండ్రులు ఆనందంగా వ్యక్తం చేస్తున్నారు.తన కృషి పట్టుదలతో సాధించాడని అన్నారు. ఈ సందర్భంగా కోచ్ పాఠశాల యాజమాన్యం, స్థానిక పట్టణంలోని ప్రజలు వారి బంధువులు తాహీర్ ను అభినందించారు.



# కామ్రేడ్ ఎం.ఎన్ నాయుడు మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి లోటు

ఘనంగా నివాళులర్పించిన కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** కమ్యూనిస్టు సీనియర్ నాయకులు ఎం.ఎన్ నాయుడు ఆదివారం తుదిశ్వాస వదిలారు.సిపిఎం జిల్లా కన్వీనర్ పి.శ్రీనివాసులు,నాయకులు ఎంఎన్ నాయుడు భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు.అనంతరం శ్రీనివాసులు మాట్లాడుతూ కామ్రేడ్ ఎం.ఎన్ నాయుడు రైల్వే ఉద్యోగిగా విధులు నిర్వహిస్తూ పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో కార్మిక ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని వివరించారు.ఉద్యోగ విరమణ అనంతరం మదనపల్లి ప్రాంతంలో కార్మిక,ప్రజా ఉద్యమాలలో నిబద్ధతగా చురుకుగా పాల్గొని కమ్యూనిస్టు ఉద్యమం బలోపేతానికి కృషిచేశారని కొనియాడారు.పార్టీతో సంబంధం లేకుండా ప్రజా ఉద్యమాల్లో పాల్గొని కమ్యూనిస్టు ఐక్యత,అవశ్యకత గురించి అనునిత్యం కలవరించే నాయకుడు దూరమవ్వడం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎంనాయకులు హరిశర్మ,సిపిఐ నాయకులు మురళి,కృష్ణప్ప పాల్గొన్నారు

# ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

స్వగ్రామంలో ప్రజాదర్బార్ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**చిన్నమండెం మేజర్‌న్యూస్ :** మండలంలోని బోరెడ్డిగారిపల్లి గ్రామంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు అధికారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి తక్షణమే పలువురు అధికారులను ఆదేశించారు.పలు సమస్యలకు ప్రత్యక్షంగా పరిష్కారాన్ని అందించిన మంత్రి ప్రజల్లో విశేష విశ్వాసాన్ని నెలకొల్పారు. ప్రజలకు దగ్గరగా ఉంటూ పరిష్కారమే ప్రధానంగా...ప్రతి సమస్యకు తక్షణ స్పందన, పరిష్కారమే లక్ష్యం చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంత్రికి పలువురు నాయకులు దుశలవలతో పుష్పగుచాలతో ఘనంగా సన్మానించారు....

# అన్నదాతలకు అండగా నీటి సంఘం సభ్యులు

– సొంత నిధులతో కాలువ పూడికతీత పనులు



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** అన్నదాతలకుఅండగానీటి సం ఘం సభ్యులు నిలిచారు. నగర పంచాయతీ పరిధిలోని కానుగల కుంట చెరువు వచ్చే సప్లై ఛానెల్ అయిన జెర్రీపోతు కాలువలోని పూడిక,ముళ్ల పొద లను జేసీబీ సహాయంతో నీటి సంఘం సభ్యుల సొంత నిధు లతో తొల గించారు అధ్యక్షులు ఎ.రామ చంద్ర, ఉపాధ్యక్షులు మద్దేపల్లి శంకర,సభ్యులు బి.రమణప్ప కె.వెంకటరమణ,విజయ్ నాయుడు,చంద్రబాబు నాయుడు,తలారి రామకృష్ణ తొలగించి,కానుగుల కుంట చెరువుకి నీరు పోయేటట్లు చేశారు.బి.కొత్తకోట ప్రజలకు భూగర్భజలాలు పెరిగే అవకాశం ఉందని వారు తెలిపారు.చెరువు నిండితే ఆ చెరువు కింద సాగు కొరుకు,పాడి రైతులకు ఉపయోగం ఉంటుందని వారు తమ సొంత నిధులతో పూడిక,చెట్లను తొలగించారు. చెరువుకు నీరు చేరేందుకు నీటి సంఘం సభ్యుల కృషిని రైతులు ప్రశంసించారు.

# కాంగ్రెస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా వెంకటసుబ్బయ్య

**వీరబల్లి, మేజర్‌న్యూస్ :** మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా గడికోట ప్రాంతానికి చెందిన వెంకటసుబ్బయ్య ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన శనివారం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీ న రాయచోటిలోఓటుచోర్‌గద్దెచోడ్ అనే నినాదంతో కాంగ్రెస్ చేపట్టిన కార్యక్రమము జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తనను మండల ఎస్సీ సెల్ చైర్మన్‌గా నియమించడం జరిగింది అన్నారు. తనకు ఈ పదవి రావ డానికిగాను కృషిచేసినరాష్ట్రఎస్సీ సెల్ కన్వీనర్ నల్ల కదిరిగాళ్ల శాంతయ్య, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు గాజుల భాస్కర్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు దుగ్గనపల్లి సురేంద్ర రెడ్డి, రాజంపేట నియోజకవర్గ చైర్మన్ పూల భాస్కర్, రాజంపేట నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్, కాల్వపల్లి భాస్కర్, రాజంపేట నియోజకవర్గ వైస్ చైర్మన్ కంపా జనార్ధన్, వీరబల్లి మండలం అధ్యక్షులు రెడ్డయ్యా రోజులకుప్రత్యేకధన్యవాదాలుతెలిపారు.భవిష్యత్తులో పార్టీని బలోపేతం చేసేందుకు తాను మరింత కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.




# గల్ఫ్ జనసేన పార్టీ కువైట్ మద్దతుదారులకు చిరు సన్మానం



**రాజంపేట, మేజర్‌న్యూస్ :** సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న గల్ఫ్ జనసేన పార్టీ కువైట్‌కార్యవర్గానికి వెన్నుదండు గా ఎన్నో సంవత్సరాలనుండి ప్రయాణం సాగిస్తూ పార్టీ కార్యకలాపాలలో చురుగ్గా పాల్గొంటూ ఎటువంటి ఆర్థిక సహాయం కావాలన్న ముందుండే చీర్ల మల్లికార్జునకి, చల్లా మల్లికార్జున రెడ్డికిగల్ఫ్ జనసేన జాతీయ కన్వీనర్ కంచన శ్రీకాంత్ ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యుల సమక్షంలో సన్మానించడం జరిగింది.అలాగే కువైట్‌లో సేవకు మారుపేరుగాముందుండేజనసేనపార్టీబలోపేతం కోసం మరింత పటిష్టంగా ముందుకుసాగుతూమరెంతోమంది జనసేన పార్టీ మద్దతుదారులను కలుపుకుని గల్ఫ్ దేశంలో మేము జనసేనికులం ఉన్నాము అంటూ ఒక భరోసా ఇస్తూ ముందుకు సాగుతున్నాము అని కంచన శ్రీకాంత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గల్ఫ్ జనసేన పార్టీ కువైట్‌కో-కన్వీనర్లు దండు చంద్రశేఖర్ ,షేక్‌అలిషేక్ , జిగిలి ఓబులేసు,కోలా మురళియూత్ నాయకులు అల్లం ప్రేమ్ రాయల్,కొమ్మినేని బాలాజీ, మొగిలుశెట్టి మనోహర్,రెడ్డిచర్ల ఆంజనేయులు, పసుపులేటి రాజేష్, అప్పిన చిరంజీవి,బాషా,తదితరులు పాల్గొన్నారు.

# నడకతో మానసిక ప్రశాంతత,శారీరక ధృడత్వం

– మదనపల్లి డి.ఎస్.పి మహేంద్ర వెల్లడి

– తంబళ్లపల్లి మల్లయ్య కొండలు పోలీసుల ట్రెక్కింగ్



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ఆరోగ్యమే మహాభాగ్యం,కాసేపు నడుద్దాం అనే నినాదంతో మదనపల్లె పోలీసులు ఆదివారం ట్రెక్కింగ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.డీఎస్పీ మహేంద్ర ఆధ్వర్యంలో మదనపల్లె పోలీస్ సిబ్బంది ఒక బృందంలా ముందుకు సాగారు.ఈ సందర్భంగా డీఎస్పీ మహేంద్ర మాట్లాడుతూ పోలీసు సేవ కఠినమైనదన్నారు.మన ఆరోగ్యం కాపాడుకోవడం అంటే మన కుటుంబం,సమాజం కోసం బలంగా నిలవడమేనన్నారు. శారీర కంగా ఫిట్‌గా ఉన్నప్పుడే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఇలాంటి ట్రెక్కింగ్ కార్యక్రమాలు శారీరక ధృఢత్వం,మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయన్నారు.ట్రెక్కింగ్ కార్యక్రమాలను తరచూ కొన సాగించాలని పిలుపునిచ్చారు.అనంతరంమల్లయ్య కొండపైకి చేరుకున్న పోలీస్ సిబ్బంది విజయవంతంగా ట్రెక్కింగును పూర్తి చేసుకున్నారు.

# ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు

**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలను నిర్వహించినట్లు జిల్లా ప్రచారకర్త నరసింహ, డాక్టర్ ప్రసాద్, సుబ్రహ్మణ్యం రాజులు తెలిపారు. ఆదివారం మండలంలోని రాయవరం జంగంపల్లి, జి రెడ్డివారిపల్లి,సుండుపల్లిశివాలయంలోఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఆర్ఎస్ఎస్ చేసినదేశనిర్మాణ కృషిని ప్రశంసిం చారు. ఆర్ఎస్ఎస్ జాతి ప్రథమం అనే సిద్ధాంతంతో ఎన్నో దాడులను ఎదు ర్కొంటూ కూడా ఎటువంటిచేదుఅనుభవాలను ప్రదర్శించకుండా పనిచేస్తుందని అన్నారు. విజయదశమినాడు విజయదశమి పండుగ సందర్భంగా 1925లో నాగపూర్‌లోఈసంస్థను స్థాపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భాజపా నాయకులు, ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు, ప్రజలు పాల్గొన్నారు.



# ఏఐబిఎస్ఎస్ అన్నమయ్య జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

– జిల్లా అధ్యక్షుడిగా భుక్యా నాగునాయక్ నియామకం

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం (ఏఐబిఎస్ఎస్) అధ్యక్షులుగా మదనపల్లికి చెందిన మునిసిపల్ మాజీ కౌన్సిలర్,ప్రముఖ గిరిజన సంఘం నాయకులు భూక్య నాగు నాయక్ నియమితులయ్యారు.ఈ మేరకు విజయవాడలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అన్నమయ్య జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి.చక్రి నాయక్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంబాబు నాయక్ లు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.వీరి సమక్షంలో అన్నమయ్య జిల్లా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నూతన అధ్యక్షులుగా బి.నాగు నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈయన మదనపల్లి నియోజకవర్గంలో బంజారాల కులానికి సంబంధించి ముఖ్య నాయకుడిగా కొనసాగుతున్నారు.గతంలో బంజారాలు ఎక్కువ నివసించే నక్కలదిన్నె ప్రాంతంలో మున్సిపల్ కౌన్సిలరుగా గెలుపొంది పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.ముఖ్యంగా నక్కలదిన్నె ప్రాంతంలో నివసించే బంజారాల (సుగాలి)కు సంబంధించి బ్యాంకు రుణాలు,ఇంటి పట్టాలు,నివాస గృహాలు మంజూరయ్యేలా కృషి చేశారు.ఈ ప్రాంతంలో విరివిగా సీసీ రోడ్లు,మురుగునీటి కాలువలు,తాగునీటికి సంబంధించి వాటర్ ట్యాంకుల నిర్మాణం,పైప్ లైన్ ఏర్పాటుకు చర్యలు చేపట్టారు.వారి కులస్తులకు ఎప్పుడైనా సమస్యలు వచ్చినప్పుడు పరిష్కారం చేస్తూ అండగా నిలిచారు.





మదనపల్లి నియోజకవర్గంలో ఉన్న పలు తాండాల్లో పర్యటించి వారి సమస్యలను పరిష్కారం చేశారు.2013లో ఇండిపెండెంట్ కౌన్సిలరుగా పోటీ చేసిన ఝాన్సీని గెలిపించడంలో కీలక పాత్ర పోషించారు.ఇలా వారి కులానికి అన్నివిధాలుగా సహాయ,సహకారాలు అందిస్తున్న నాగునాయక్ ను ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అన్నమయ్య జిల్లా అధ్యక్షుడిగా నియమించారు.త్వరలోనేఅన్నమయ్యజిల్లాలోఉన్నప్రతి తాండాల్లో పర్యటించి బంజారాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేస్తానని నాగునాయక్ తెలిపారు. అలాగేఅన్నమయ్యజిల్లాలోనిప్రతి మండలంలో కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగాజిల్లాప్రధానకార్యదర్శిగా బి.శంకర్ నాయక్, కోశాధికారిగా బనావత్ రవీంద్ర నాయక్,యూత్ కన్వీ నరుగా మూడే మనోజ్ కుమార్ నాయక్‌ఎన్నికైనవారిలోఉన్నారు.నాగునాయక్ ఎన్నికైన సందర్భంగా నక్కలదిన్నెలోఆయనఅభిమానులు,అనుచరులుపెద్దఎత్తున సంబరాలు చేసుకున్నారు.

## శెట్టిగుంటలో రుద్ర వెంకటయ్య ఏర్పాటైన ప్రత్యేక విందులో మాజీ ఎమ్మెల్సీ బత్యాల



**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు మండలంలోని శెట్టిగుంట గ్రామనివాసి అయిన టీడీపీ నేత రుద్ర వెంకటయ్య ఆదివారం వారి స్వగృహం నందు ఏర్పాటు చేసిన ప్రత్యేక విందులో పాల్గొని వారి అతిధ్యాన్ని స్వీకరించి వారిని వారి కుటుంబసభ్యులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయలు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన గ్రామస్తుల సమస్యలను కూడా అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి వచ్చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి అవగాహన సదస్సు



**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మాజీ ఎమ్మెల్సీ టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయలు తిరుపతి నగరంలోని కచ్చపి ఆడిటోరియంలో ఆదివారం బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి వారు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిలగా విచ్చేసి పలు సూచనలు సలహాలను తెలియపరిచారు . ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ యాదవకార్పొరేషన్‌చైర్మన్‌గొల్లానరసింహయాదవ్,టిడిపిరాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మబ్బు దేవనారాయణ రెడ్డి, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ ఆర్.సి మునికృష్ణ, మాజీ ఫ్లోర్ లీడర్ నాగభూషణం, విశ్రాంతి రైల్వే ఉద్యోగిఅంజిబాబు,బాలాజీ మెడికల్స్ నాగేంద్ర తో పాటు పలువురు కూటమి పార్టీలనేతలుబాలాజీ రైల్వే డివిజన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అవెన్యూ రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో మాజీ ఎమ్మెల్యే

**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలో ఆదివారం తిరుపతి హైవే ప్రక్కన మామిడికాయల యాడ్ వద్ద నూతనంగా ద అవెన్యూ రెస్టారెంట్ ఫిల్టర్ కాఫీ ల షాపు ప్రారంభోత్సవంలో పాల్గొనీ ప్రొపరేటర్ హర్ష చౌదరికి వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యేకొరముట్లశ్రీనివాసులుశుభాకాంక్షలుతెలియజేశారు. ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజా రెడ్డి, చిట్వేల్ మండల కన్వినర్ కన్వినర్ చెవ్వుశ్రీనివాసులురెడ్డి,ఓబులవారిపల్లిమండలకన్వినర్ సాయికిషోర్ రెడ్డి,దుర్గా నాగేంద్ర,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుబ్బరామరాజు సర్పంచ్ ఈశ్వరయ్య విష్ణు,రామకృష్ణ హరికృష్ణ రెడ్డి, ఎంపీటీసీ మహేష్ రెడ్డి, దొంతి రెడ్డి రాజారెడ్డి కె రమణారెడ్డితో పాటు వైసీపీ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.



# సుప్రీంకోర్టు న్యాయమూర్తిపై దాడి దేశానికే తలవంపు

– దాడిపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి సహేతుకంగా లేదు – వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీయం శివప్రసాద్ ఆరోపణలు




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** భారతసర్వోన్నతన్యాయస్థానం,ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ మీద ఇటీవల జరిగిన దాడి,దేశానికే తలవంపు అని వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీయం శివప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు.ప్రధాన న్యాయమూర్తిపై దాడిని ఖండిస్తూ ఆదివారం వీసీకే పార్టీ,భారతీయ అంబేద్కర్ సేన సంయుక్తంగా నిరసన సమావేశం నిర్వహించాయి. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ దళితుడు కాబట్టే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దాడిపై తీవ్రంగా స్పందించలేదని ఆరోపించారు.ప్రజలు న్యాయం పొందడానికి ఉన్న చివరి ఆశ్రయం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తేనని,ఆయనకే రక్షణ కల్పించలేని బలహీనమైన స్థితిలో కేంద్ర ప్రభుత్వం ఉందని,బలహీనమైన ఈ ప్రభుత్వం దేశానికి,దేశ ప్రజలకు ఏం రక్షణ కల్పిస్తుందని ప్రశ్నించారు. దేశంపైనా,దేశ రాజ్యాంగంపైనా ప్రభుత్వానికి గౌరవం ఉంటే,సిజేఐపై షూ విసిరి,భారత సుప్రీం కోర్టు గౌరవానికి భంగం కలిగించి,మన న్యాయ వ్యవస్థను ప్రపంచ దేశాల్లో చులకన చేసిన మతోన్మాది రాకేష్ కిషోర్ కు భారత పౌరసత్వం రద్దు చేసి,దేశ బహిష్కరణ చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం విశ్రాంత పోస్టల్ సూపరిం టెండెంట్ యం.చెన్నకేశవులు మాట్లా డుతూ జస్టిస్ గవాయ్ మీద జరిగిన దాడిని మన న్యాయ వ్యవస్థపైన,మన రాజ్యాంగంపైన, మన దేశంపైన జరిగిన దాడిగా పరిగనించాల్సి ఉందన్నారు.ఇంతదారుణంజరిగినామన ముఖ్య మంత్రి చంద్రబాబు,ప్రతిపక్ష నేత జగన్ ఏమాత్రం స్పందిం చకపోవడం శోచనియమ న్నారు.అర్కియా లజీ సర్వే అఫ్ ఇండియా,నేషనల్ మాన్నిమెంట్ అథారిటీ పరిధిలో ఉన్నందున, ఖాజరహెూలోని ఏడు అడుగుల తలలేని విగ్రహం రెన్యువేషనుకు సుప్రీం కోర్టులో వేసిన ఫిల్ ను,జస్టిస్ గవాయ్ అనుమతించలేదని, ఇందులోని హేతుబద్ధతను అర్థం చేసుకోకుండా ఆయన సనాతన ధర్మాన్ని కించపరిచారని కేసు తాలూకు న్యాయవాది రాకేష్ కిశోర్ అపద్దాలు చెబుతున్నారని,ఇందులో సనాతన ధర్మాన్ని కించపరిచే అంశం ఏమీ లేదని చెప్పారు.బాబ్రీ మసీదు తీర్పు,ఆర్టికల్ 370 రద్దు వంటివిజస్టిస్‌గవాయ్‌సనాతన ధర్మానికి వ్యతిరేకం గానే చేశారా అని ప్రశ్నించారు.ప్రజల్ని తప్పు దోవ పట్టించేందుకు కొన్ని సోషల్ మీడియా గుంపులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని,వీటిపై ప్రభుత్వాలు తీవ్రంగా స్పందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సిజేఐపై జరిగిన దాడిని ప్రజలకు వివరించి,ప్రజా ఉద్యమం నిర్మించేందుకు బాస్, వీసీకే శ్రేణులు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో వీసీకే,బాస్ నాయ కులు నీరుగట్టి రమణ, సొన్నికంటి రెడ్డెప్ప, వై.గంగాధర్, జి.వి.రమణ, సింగన్న,తెట్టు శ్రీనివాసులు,బండకోట రవి,బురుజు జనార్దన్, నీరుగట్టి రాజేష్,డి.మోహన్ పాల్గొన్నారు.

## ఓట్ చోర్ – గద్దీ చోడ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

ఏపి కిసాన్ కాంగ్రెస్ వైస్ చైర్మన్ సింగం రామకృష్ణా రెడ్డి పిలుపు




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఓట్ చోర్ – గద్దీ చోడ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాయలసీమ జోన్ కిసాన్ కాంగ్రెస్ జిల్లా చైర్మన్‌లకు ఆంధ్రప్రదేశ్ కిసాన్ కాంగ్రెస్ వైస్ చైర్మన్ మరియు రాయలసీమ జోన్ ఇన్‌చార్జ్ సింగం రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 15 వరకు కొనసాగుతున్న ఈ సంతకాల సేకరణ ఉద్యమం ద్వారా ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే శక్తులపై కాంగ్రెస్‌పార్టీగళమెత్తుతోందన్నారు.ప్రతి జిల్లాలోని కిసాన్ కాంగ్రెస్ చైర్మన్‌లు, కార్యకర్తలు గ్రామాల స్థాయిలో ఈ ఉద్యమాన్ని మహాజన పోరా టంగా మార్చాలని ఆయన పిలుపు నిచ్చారు.రైతుల హక్కుల కోసం,ప్రజా స్వామ్య పరిరక్షణ కోసం కిసాన్ కాంగ్రెస్ ముందుంటుందని ఆయన స్పష్టం చేశారు.

## పేదలు పేదలుగానే ఉండాలి అన్నది జగన్ రెడ్డి మనస్తత్వం

ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు. కత్తి చంద్ర



**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్లో పేదలు. పేదలుగానే ఉండాలి అన్నది జగన్ మనస్తత్వమా వాళ్ళకు మెరుగైన జీవితం అందించే ఏ పథకాన్నైనా, ఏ విధానాన్నైనా అడ్డు కోవడమే జగన్ ఎజెండా. ఇప్పుడు పిపిపి మోడల్‌లో మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని అడ్డుకుంటున్నట్టేగతంలో అన్న క్యాంటీన్ల మీద కూడా పగబట్టి ఎక్కడికక్కడ మూసేయించాడు అని ఒంటిమిట్ట తెలుగుదేశం సీనియర్ నాయకులు కత్తి చంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఎస్ కొత్తపల్లిలో దెబ్బతిన్న అరటి పంటను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్సీ బత్యాల



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** శెట్టిగుంట కొత్తపల్లిలో అకాల వర్షాలకు దెబ్బతిన్న అరటిపంటనష్టాన్ని అంచనా వేసి నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి పంపి రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని చరవాణి ద్వారా అధికారులకు మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయలు సూచనలు చేశారు.అదేవిధంగాఎస్‌కొత్తపల్లి గ్రామంలో పర్య టించి అకాల వర్షాలు కారణంగా నేలమట్టమై దెబ్బతిన్న అరటి తోటలను పరిశీలించారు.ఈ గ్రామంలో వర్షాల కారణంగా నష్టపోయిన బాధితు ల ద్వారా వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఒక్క గ్రామంలో బొడ్డుబోయిన నాగేంద్ర ది ఐదు ఎకరాలు, ఉమ్మక సుధాకర్ ది మూడు ఎకరాలు, గాదే ఎల్లయ్య ది ఒక ఎకరా, చల్ల సుబ్బరాయుడు ది రెండు ఎకరాలు ఇంకా పలువురు రైతులు అకాల వర్షాల కారణంగా నష్టపోయారు. ఈ విషయాన్నీపైసంబంధితఅధికారులదృష్టికి తీసుకు వెళ్లానని వారి వచ్చి నష్టపోయిన ప్రాంతాలను పరిశీలించి నష్టాలను అంచనా వేసి నివేదికలను తయారుచేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించినట్లుగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## రాష్ట్రీయ స్వయం సేవక సంఘ్ శతజయంతి ఉత్సవాలు



**సంబేపల్లిమేజర్ న్యూస్ :** రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ విజయదశమి ఉత్సవం సందర్భంగా ఆదివారం నారాయణ రెడ్డి పల్లి గ్రామం మంచాలమ్మ దేవస్థానం వద్ద ఘనంగా నిర్వహించారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు దేశవ్యాప్తంగా విస్తృత స్థాయిలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వక్త బండి బాలాజీ ప్రసంగిస్తూ రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ భారతీయ సమాజంలో మార్పు తీసుకు రావడానికి దేశభక్తిని పెంపొందించ డానికి పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 1925లో కేశవ బలిరాం హెగ్డే స్థాపించారు. కోటి మందికి పైబడిన స్వయం సేవకులతో ప్రపంచంలోని అతిపెద్ద వాలంటరీ ఆర్గనైజేషన్‌గా వెలుగొందుతున్నది అన్నారు. దేశంలోని ప్రతి వ్యక్తి దేశభక్తి కలిగి ఉండడం ధర్మనిష్ఠ కలిగి ఉండడంవల్ల భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలపడానికి సాధ్యమ వుతుందన్నారు. పెద్ద పెద్ద ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు స్వయం సేవకులు ప్రాణాలకు సైతం త్యాగంచేసి ప్రజల ప్రాణాలు కాపాడడంలో ముందు ఉంటారన్నారు. సేవాభారతి, ఆరోగ్య భారతి,విద్యాభారతి సంస్థల ద్వారా దేశవ్యాప్తంగా అనేకలక్షల సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. గ్రామీణ ఖండ కార్యవాహి మధుసూదన్, గ్రామ పెద్దలు సహదేవరెడ్డి, గజేంద్ర నాయుడు, ఆంజనేయులు, రెడ్డన్న, రేపన శివప్రసాద్ స్వయంసేవకులు పాల్గొన్నారు.

## రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని తిరుపతిలో కలపాలని బ్రాహ్మణుల ధర్నా

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** అన్నమయ జిల్లా రైల్వే కోడూరు నియోజక వర్గాన్ని తిరుపతి జిల్లాలో కలపాలని కోరుతూ ఆదివారం స్థానిక మహాత్మగాంధీ విగ్రమంవద్ద బ్రా)హ్మణ అర్చక సమాఖ్య అధ్యక్షులు బండా త్మకూరు సుదర్శన శర్మ, కోశాధికారికారి మండెం సుబ్రమణ్యం శర్మ నాయకత్వంలో ఈరోజు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు దీక్ష చేశారు. సంఘీభావంగా రాజ కీమా నాయకులు రాజకీయాలకు అతీతంగా తీతంగా పలువురు ఈ కార్య క్రమంలో పాల్గొన్నారు. వీరికి జిల్లా కేంద్ర అయినా రామచోటికి 92%ఎ% కిలోమీటర్లు రాజంపేట నుంచి మళ్లీ రాయచోటికి ఇంకొక బస్సు మారాలి రైల్వేకోడూరు నుండి డైరెక్ట్ బస్సులు సౌకర్యంలేక ప్రజలు, ఉద్యోగస్తులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ఈ కార్యక్రమాన్ని నిర్వహిచమని నిర్వాహకులు తెలపారు. అదీగాక రామచోటి పొద్దుపోతే తిరుగు ప్రయాణానికి సౌకర్యం లేక కడపకు వెళ్ళి రైల్వే కోడూరు కు రావాల్సిఉంది. తిరుపతి జిల్లా కేంద్రంనకు రైల్వే కోడూరు నుండి తిరుపతికి అన్నివేళల్లో రాను పోను బస్సు, రైలు సౌకర్యం బాగా ఉండడం వలన మమ్మలను అతి తక్కువ దూరం ఉన్న తిరుపతి జిల్లా లో కలపాల ని కోరుతూ ఈ కార్య క్ర మం నిర్వహించామన్నారు. రైల్వే కోడూరు నుంచి తిరుపతికి కేవలం 1 గంట పాడు ప్ర యాణం, రాయచోటికి వెళ్ళలంటే 3గం౹ఎ ప్రమా ణం ఉంది అంతేకాకుండా వెళ్లాలంటే చాలా కష్టంగా ఉంటుంది. వెంటనే ఈ ప్రభుత్వం తక్షణ చర్యగా రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని తిరుపతిలో కలపాలని నియోజకవర్గంలోని ప్రజలందరూ డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా రైల్వే కోడూరు ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, నియోజకవర్గ ఇన్చార్జ్ ముక్క రూపానంద రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి తెలియజేస్తున్నామని గౌరవాధ్యక్షులు బ్రాహ్మణ అర్చకుల పౌరోహితుల నియోజకవర్గ కమిటీ రైల్వే కోడూరు అర్చకులు తెలిపారు.




## ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటిండెంట్‌గా డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ నియామకం

**-మంత్రిని కలసి శాలువతో సన్మానించిన డాక్టర్ లక్ష్మీ ప్రసాద్**

**-ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేయాలని మంత్రి ఆదేశాలు**



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటిండెంట్‌గా డాక్టర్ లక్ష్మీప్రసాద్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీప్రసాద్ ఆదివారం రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కలసి శాలువతో సత్కరించి పూలబుక్కె అందించారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి నూతనంగా ఆసుపత్రి సూపరింటిండెంట్‌గా నియమితులైన డాక్టర్ లక్ష్మీ ప్రసాద్‌ను అభినందించారు. ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేయాలని మంత్రి ఆదేశించారు. అంతే కాకుండా ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలు పేదప్రజలకు అందుబాటులోకి తీసుకోని రావాలని సూచించారు. ఇకపోతే డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో సీనియర్ సివిల్ సర్జన్‌గా పనిచేస్తున్నారు. ఈయన 1998లో వైద్యవృత్తిలోకి ప్రవేసించి ప్రజలకు సేవ చేస్తూ వస్తున్నారు. అనంతరం 2008లో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటిం డెంట్‌గా పనిచేశారు. అనంతరం 2022లో ప్రొద్దుటూరులోని జిల్లా ఆసుపత్రిలో సూపరింటిండెంట్‌గా పనిచేశారు. ప్రొద్దుటూరులో పనిచేసే సమయంలో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కోసం కృషి చేశారు. మొత్తం ఆయన 27 సంవత్సరాల నుంచి వైద్య వృత్తి ద్వారా ప్రజలకు సేవ చేస్తూ వస్తున్నారు. ప్రజలకు చేసిన సేవలు, మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆశీస్సులతో డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటిండెంట్‌గా నియమితులయ్యారని చెప్పవచ్చును. ఈ సందర్భంగా సూపరింటిండెంట్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఆసుపత్రి పరిపాలన విషయంలో కానీ, వైద్యులు, వైద్య సిబ్బంది సమస్యల పరిష్కారంలో ముందు ఉంటానని తెలిపారు.

# గ్రామాల్లో పడకేసిన పారిశుద్ధ్యం

**-దోమల జోరు-శుభ్రతకు నోచుకోని తాగునీటి ట్యాంకులు**

**-సమాచార హక్కు చట్టం అధ్యక్షులు మద్దిరాళ్ళ మల్లికార్జున**



**కలికిరి మేజర్ న్యూస్:** గ్రామాల్లో ప్రబలుతున్న దోమల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టడంలో పంచాయతీ కార్యదర్శులు విఫలమయ్యారని పీలేరు నియోజకవర్గ సమాచార హక్కు చట్టం అధ్యక్షులు మద్దిరాళ్ళ మల్లికార్జున అన్నారు. మండల కేంద్రాలల్లో, పట్టణాలల్లోనే కాకుండా గ్రామాలల్లో కూడా పలుచోట్ల మురుగునీరు పేరుకుపోయి, ఎటు చూసినా మురికి నీటి కాలువలు కంపు కొడుతున్నా, బ్లీచింగ్ పౌడర్ చల్లడం కానీ, పిచికారి చేసిన దాఖలాలు లేవని, గ్రామ పంచాయతీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నా, ఏమాత్రం స్పందన లేదని అన్నారు. ప్రధానంగా ఇటీవల వరుసగా కురుస్తున్న ఓ మోస్తారు వర్షాల కారణంగా జనావాసాల నడుమ నీటినిల్వల ప్రదేశాల్లో దోమలు విజృంభిస్తున్నా, కనీసం స్ప్రేయింగ్ చేయడంలో అధికారులు విఫలమయ్యారని, దీంతో దోమల బెడద రోజు రోజుకు అధికమౌతోందని, దోమల బెడద నుంచి ప్రజలకు విముక్తి కల్పించడం కోసం యుద్ధ ప్రాతిపదికన మండల కేంద్రాలల్లో మరియు పట్టణాలతో పాటు గ్రామాల్లో కూడా "ఫాగింగ్ " చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. రోడ్లపై మురుగునీటి గుంతలు, చెత్త కుప్పలు, మురుగు కాల్వలలో చెత్తా చెదారం పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతూ, దోమలకు ఆవాసంగా మారిందని దోమల ధాటికి జనం రోగాల బారిన పడుతున్నారని తెలిపారు. అంటు రోగాలు ప్రబలక ముందే ఫాగింగ్ చేయాల్సి ఉన్నా, ఫాగింగ్ యంత్రాలను పంచాయతీ కార్యాలయాల స్టోర్ గదులకే పరిమితం చేశారని ఉదాహరణకు దోమల "లార్వా" పెరగకుండా వాటిని ముందస్తుగానే నివారించేందుకు మండల స్థాయి అధికారులు ఏడాదన్నరక్రితమే బయో ఫ్లెక్స్ లిక్విడ్ ను మండల కేంద్రాలకు తెప్పించారని పంచాయతీ కార్యదర్శులు ఒక్కో లీటర్ లిక్విడ్ ను రూ. 850 ల చొప్పున గ్రామపంచాయతీల నిధుల నుంచి "డ్రా" చేసి తెలంగాణ రాష్ట్రంలోని లిక్విడ్ కంపెనీకి జమ చేయాలని ఒక్కో పంచాయితీకి 30 లీటర్ల చొప్పున కేటాయించగా 20 లీటర్లు మాత్రమే అది కూడా కొంతమంది కార్యదర్శులు మాత్రమే లిక్విడ్ తీసుకెళ్లినట్లు సమాచారం. గ్రామ పంచాయతీల్లో నిధులు పుష్కలంగా ఉన్న సమయంలో కూడా లిక్విడ్ తీసుకెళ్లకపోవడం చూస్తుంటే కార్యదర్శులకు ప్రజారోగ్యం పట్టలేదని స్పష్టంగా తెలుస్తోంది. కనీసం త్రాగునీటి ట్యాంకులు, ఓవర్ హెడ్ ట్యాంకులను కూడా బ్లీచింగ్ పౌడర్ వేసి, శుభ్రపరచి, క్లోరినేషన్, ఏ రేషన్, పిచికారి చేసిన పాపాన పోలేదని, నిధులు మాత్రం మాయమవుతున్నా యని తెలిపారు. ఒకపక్క కలుషిత త్రాగునీరు, మరోపక్క వర్షాల కారణంగా ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నా అధికార గణంలో ఏమాత్రం చలనం లేకపోవడం శోచనీయమని, పంచాయతీ కార్యదర్శులు ప్రజల సమస్యల పరిష్కారం కోసం గ్రామాలల్లో పర్యటించిన సందర్భాలు గానీ, దాఖలాలు గానీ లేవని విమర్శించారు. ఇకనైనా అధికారులు గ్రామాల్లోకి వెళ్లి పరిసరాలు పరిశుభ్రం చేయించి దోమల నివారణకు చర్యలు తీసుకొని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు.

# ఆటో వాలాకు ముఖ్యమంత్రి అండ




**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధినేత. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి ఎన్నికల్లో చేసిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ,గతంలో కంటే ఎక్కువ మంది మా ఆటో వాళ్ళకి, ఆటో డ్రైవర్ల సేవలో కింద రూ.15 వేలు పడ్డాయనీ, సంక్షేమ పథకాల అమలులో చంద్రబాబుని కొట్టే వాళ్ళు లేరనీ, చెప్పింది చేసి చూపిస్తున్నారనీ, చంద్రన్నకు పాలాభిషేకాలు చేస్తున్నారు కూటమి ప్రభుత్వం మరోసారి కూడా అధికారంలోకి రావాలి అంటు ఆటో అన్నలు కితాబు ఇస్తున్నారు.



# పందులకు అడ్డాగా మారిన ఆర్టీసీ బస్ స్టాండ్

▪ రాత్రి పగలు తేడా లేకుండా పందుల నివాసం అక్కడే ▪ దుర్వాసన దోమలతో అల్లాడిపోతున్న ప్రజలు ▪ నిమ్మకు నీరెత్తినట్టు ఆర్టీసీ అధికారులు



**చిట్వేలి,మేజర్‌న్యూస్ :** అటు వెళ్లాలంటే దుర్గంధంతో దోమల బెడద అక్కడ నిలబడాలన్న నానా ఇబ్బందులు పడుతు, ఎవరికి చెప్పుకోవాలి ఏమి చెప్పుకోవాలి అన్న విధంగా అక్కడి ప్రజలు అల్లాడుతున్నారు. అది ఎక్కడ అనుకుంటున్నారా అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం నడి బొడ్డున జరుగుతున్న తంతు ఇప్పటికీ ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆర్టీసీ అధికారులపై అటు ప్రయాణికులు ఆ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ మరమ్మత్తులకై రాష్ట్రవ్యాప్తంగా 30 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వంఈ ఆర్టీసీ బస్టాండ్‌కు వర్తించదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పగలు రాత్రి తేడా లేకుండా మా నివాసాలు ఇక్కడేనంటూ పందులు స్వైర విహారం చేస్తున్నాయి. పలుమార్లు కథనాలు వచ్చిన ఏమీ పట్టనట్లు అధికారులు వ్యవహరిస్తున్న తీరు పట్ల ఆర్టీసీబస్టాండ్‌పరిస్థితి చర్చినియా సంగా మారింది. తూతూ మంత్రంగా అధికారులు రావడం చూడడం పోవడమే తప్ప చర్యలు లేకుండా పోయాయని ప్రజలు చర్చించు కుం టున్నారు. ఆ ఆర్టీసీ బస్టాండ్ మరమ్మత్తులు చేపట్టి శాశ్వత పరిష్కారంచూపల్సినఅధికారయంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నా రన్న విమర్శలు గుం పుమంటున్నాయి.ఒక్కొక్క సందర్భాల్లో అధికారులు రావడం అయిపోయింది అని చెప్పి పోయే వారే తప్ప ఒరిగిందేమీ లేదని ప్రయాణికులు ఆ ప్రాంతంలోనివసిస్తున్న ప్రజలు అంటున్నారు. ఆర్టీసీ అంటే ఎందుకంత నిర్లక్ష్యమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కనీసం పందులను కూడా బస్టాండ్ వద్దకు రాకుండా చేయలేకపోయారన్న అపవాదు ఆర్టీసీ అధికారులపై పడింది. వచ్చే పోయే ప్రయాణికులకు ఉన్న బస్టాండ్లో నిలుచుకొని ఉండాలన్న ఒకవైపు దుర్గంధం మరోవైపు దోమల బెడద ముక్కు మూసుకుని బస్సు కోసం ఎదురు చూస్తున్న ప్రజలు వారి బాగోగులు ఆర్టీసీ అధికారులకు పట్టవా అని అడుగుతున్నారు. రేపు ఎవరైనా ఆర్టీసీకి సంబంధించిన సంపద తీసుకు వెళుతున్న వీరి తీరు ఇలాగే ఉంటుందేమోనని ఆ ప్రాంత ప్రజలు ఆర్టీసీ అధికారులను అడుగు తున్నారు. ఊరులో ఆర్టీసీ బస్టాండ్ ఉందిలేని కొందరు దాతల సహకారంతో దాన్ని రూపురేఖలు మార్చాలని చూసిన కనీస సహకారం కూడా ఆర్టీసీ అధికారుల నుండి రాకపోవడం శోచనీయం. ఆర్టీసీ బస్టాండ్ వద్ద పగలు ఒక కంట్రోలర్ ను ఏర్పాటు చేశారు చేతులు దులుపుకున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆర్టీసీ బస్టాండు అంటే జాతీయ సంపద ఆ జాతీయ సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్న వాదన ప్రజల్లో ఉన్న అది అధికారులు కనపడటం లేదని ప్రజలు అంటున్నారు. ఇకనైనా జిల్లా, రాష్ట్ర, ఆర్టీసీ ఉన్నత స్థాయి అధికారులైన చొరవ చూపి ఈ ఆర్టీసీ బస్టాండ్ మరమ్మతులు చేపట్టి పందులు దోమలనుండివిముక్తికల్పించికనీస వసతులు ఏర్పా టు చేయాలని ప్రయాణికులు ఆర్టీసీ బస్టాండ్ సమీ పాననివాసముంటున్నప్రజలు వేడుకుంటున్నారు.

# ఒంటిమిట్ట ప్రభుత్వ ప్రాంతీయ పశు వైద్యశాల వైనం చూశారా

పరిశుభ్రత పాటించని సిబ్బంది




**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్టలో గల ప్రభుత్వ ప్రాంతీయ పశు వుల వైద్యశాల దుస్థితి చూశారా, అసలు పశువుల వైద్యశాల ఎక్కడ ఉందో కనుగొనలేని పరిస్థితి నెలకొని ఉంది. మేజర్ పంచాయతీ అయినా ఒంటిమిట్ట మండలంలో పశువుల వైద్యశాల అధికారులకు సిబ్బందికి పరిశు భ్రంగా ఉంచుకోవడంలో విఫలం అయ్యారు. ఎందుకు అధికారులకు పశు వైద్యశాల సిబ్బందికి అపరిశుభ్రంగా ఉన్న వైద్యశాల గురించి ఆలోచన రాలేదేమో అనే ప్రశ్న ఒంటిమిట్ట మండలంలోని ప్రజలలో సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా పశు వైద్యశాలను పరిశుభ్రంగా ఉంచాలని ఒంటిమిట్ట మండల ప్రజలు విన్నవించుకుంటున్నారు.



# ప్రియురాలు చనిపోయిందని ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సాఫ్ట్ వేర్ యువకుడు

ఒక్కగా నొక్క కొడుకు మృతితో ఆ ఇంటి దీపం ఆరిపోయింది



**సంబేపల్లి, మేజర్‌న్యూస్:** రెండు అక్షరాల ప్రేమ, పేగు బంధం కన్నా ప్రేమ బంధమే. గొప్ప దంటుంది. యువత ప్రేమ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయడం . లేదు.ప్రేమ ముందు కన్న ప్రేమ గుర్తుకు రాదు. 22 ఏళ్లు పెంచి చదివించి ప్రయోజకుడుని చేశారు. హైదరాబాదులో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్నాడని సంతోషించారు ఇంతలో కొడుకు ప్రేమించిన అమ్మాయి ఏమైందో తెలియదు ఇటీవల చనిపోయింది ప్రియురాలు చనిపోయిందనిఇంటికివచ్చినకొడుకు మనస్థాపా నికి గురయ్యాడు ఇంటిలో ఎవరూ లేని సమయం లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కన్న కొడుకు మృతదేహాన్ని చూసి ఆ తల్లిదండ్రుల హృ దయం తరుక్కుపోయింది. తాము ఎవరికోసం బతకాలంటూ కన్నీటి పర్యంతమయ్యారు.వారి అర్ధనాదాలు అందరిని కంటతడి పెట్టించిన సంఘటన సంబేపల్లి మండలం దేవపట్ల గ్రామం ఆవుల వాండ్ల పల్లెలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు సంబేపల్లి మండలం దేవపట్ల గ్రామం ఆవులవాండ్ల పల్లెకు చెందిన బాదుల్లా భాష,తోటి సల్మా దంపతులకు చెందిన కుమారుడు షేక్ ఫరూక్ (22) హైదరాబాదులో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్నట్లు తెలిపారు.గత నాలుగేళ్లుగా హైదరా బాదులో ఉంటూ ఉద్యోగం చేస్తూ అక్కడ ఒక యువతి ప్రేమించినట్లు తెలిపారు. ఆమెకు ఏమైందో తెలియదు ఇటీవల ఆమె కొద్దిరోజుల క్రితం మృతి చెందినట్లు తెలియజేశారు. దీంతో మనస్థాపానికి గురైన ఫరూక్ ఇంటికి వచ్చాడని తెలిపారు. గత పది రోజులుగా ఇంటి దగ్గర ఉన్నట్లు తెలియజేశారు. ఆదివారం తల్లి తండ్రి పొలం పనుల కోసం పొలం వద్దకు వెళ్ళిన సమయంలో ఇంటిలో ఎవరూ లేని సమయంలో చూసి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఒక్కగా నొక్క కొడుకు మృతి చెందడంతో ఆ ఇంటి దీపం పారిపోయింది.ఇంటికి వచ్చి చూసేసరికి మృతిచెందిఉండడంతోతాము ఎవరికోసం బతకా లంటూబోరుమనివిలపించారు.విషయం తెలుసు కున్నఏఎస్ఐబాదుల్లా సంఘటన స్థలానికి చేరుకొని మృతికి గల కారణాలపై ఆరా తీశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేయాన్ని రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నట్లు తెలియజేశారు.



# స్కేటింగ్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులు

**రాజంపేట, మేజర్‌న్యూస్:** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి నప్పుడేఉజ్వల భవిష్యత్తు ఉంటుందని స్కేటింగ్ అధికారి ఇజ్రాయిల్ అన్నారు. ఆదివారం కడప నగరంలో జిల్లాస్థాయి స్కేటింగ్ పోటీ నిర్వహించారు. ఈ పోటీలలో రాజంపేట పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల చిన్నారులు జిల్లాస్థాయి పోటీలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. చిన్న వయసులోనే స్కేటింగ్ పట్ల ఉన్నటువంటి మక్కువతో భువనేశ్వర్ గోల్డ్ మెడల్ సాధించగా, భవ్య, తేజ సాయి, మను, మనస్విత, సిల్వర్, జమాల్ వల్లి, బ్రౌజ్ బహుమతులు సాధించినట్లు స్కేటింగ్ మాస్టర్ వినోద్ తెలిపారు. ఈ సందర్భంగా స్కేటింగ్ మాస్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ గతంలో నగరాలలో ఉన్నటువంటి స్కేటింగ్ నేడు పట్టణాల్లో కూడా నేర్చుకునేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# వెలుగు సంస్థలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

– హాజరైన ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ రాధిక




**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థలో దివ్యాంగులు,వృద్దులు మధ్య ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం ఘనంగా నిర్వహించు కున్నారు. శనివారం వెలుగు ప్రిన్సిపాల్ లీనాకుమారిఅధ్యక్షతనజరిగిన కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా మానసిక వైద్య నిపుణులు డాక్టర్ రాధిక, విచ్చే యగా చిన్నారులు పుష్ప గుచ్చాలు, కరతాల ధ్వనులతో ఆహ్వా నించారు. అనంతరం ప్రిన్సిపాల్ లీనాకుమారి మాట్లా డుతూ మినిస్ట్రీ అఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంప వర్మెంట్,గవర్నమెంట్ అఫ్ ఇండియా వారి ఆదేశాల మేం˘కు ప్రపంచం మానసిక దినోత్సవాన్ని వెలుగు ప్రాంగణంలో జరుపుకుంటు న్నామని తెలిపారు. 1992 నుండి ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం అక్టోబర్ 10న జరుపుకుంటున్నామని గుర్తుచేశారు.డాక్టర్ రాధిక మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి మానసిక ఆరోగ్యం ఎంతో అవసరమని, మారుతున్న కాలంతో మానసిక రోగులు గణనీయంగా పెరిగిపోతు న్నారని, ఒంటరితనం, డిప్రెషన్‌బారిన పడి,ప్రాణాలను కోల్పోతున్నారని తెలిపారు. నేడు అన్నిటికి మందులు అందుబాటులో ఉన్నా యని, వెలుగు సంస్థతో తనకున్న అనుబంధాన్ని అందరితో పంచుకున్నారు.రకరకాల మానసిక రుగ్మతలతో బాధ పడుతున్న ఇంత మంది చిన్నారు లను అక్కున చేర్చుకుని వారికి కావాల్సిన మందు లను, విద్యను, సేవలను అందజేస్తున్నవెలుగు సంస్థను కొనియా డారు.వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూమానసికఆరోగ్యానికి మెడిటేషన్‌తో మానసికప్ర పశాంతత సాధ్య మన్నారు. కార్యక్రమంలో సోషల్ వర్కర్‌గీత, వార్డెన్‌స్వీటీ, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.